# అప్పర్ ప్రైమరి స్కాలర్‌షిప్ ఎగ్జామినేషన్ (UPS) 7వ తరగతి, ఏప్రిల్ 2026

సీటు నం. | | | | | | | | | | | |

**0 7 1 1**

పేపర్ నెం. **I**

## మీడియం : తెలుగు

సెట్ **A**

సమయం : 11:00 నుండి 12:30 వరకు

ప్రథమ భాష మరియు గణితం

మొత్తం మార్కులు : 150

పేజీలు : 32

***ప్రశ్న పత్రిక సాధించుటకు ముందు కింది సూచనలను శ్రద్ధగా చదవండి.***

(1) ఈ ప్రశ్న పత్రికలో రెండు విభాగములు కలవు. వాటిలో విభాగం – **I** లో ప్రథమ భాష విషయం కొరకు **1** నుండి **25** మరియు విభాగము –**II** లో గణిత పరీక్ష కొరకు **26** నుండి **75** ఈ విధంగా ప్రశ్న ప్రతికలో **75** ప్రశ్నలు కలవు అన్ని ప్రశ్నలు సాధించుట అనివార్యము.

(2) ప్రతి ప్రశ్న కొరకు **2** మార్కులు కలవు.

(3) ప్రశ్న పత్రిక సాధించుట కొరకు మొత్తం **90** నిమిషాల సమయం ఇవ్వబడును.

(4) జవాబును గుర్తించుట కొరకు స్వతంత్ర ఉత్తర ప్రతిక ఇవ్వబడినది. ప్రతి ప్రశ్న క్రమసంఖ్య ముందు నాలుగు పర్యాయముల కొరకు క్రమసంఖ్యగల వృత్తములు ఇవ్వబడినవి అందులో సరియైన జవాబు యొక్క పర్యాయ క్రమ సంఖ్యగల వృత్తాన్ని కింది ఉదాహరణలో చూపించిన విధంగా రంగరించండి.

ఉదా : ప్రశ్న సం. **6** యొక్క జవాబు క్రమసంఖ్య **2** అయితే, దానిని క్రింది విధంగా గుర్తించండి.

ప్రశ్న సం. **6** - ① ● ③ ④

(5) క్రింది విధంగా గుర్తించిన జవాబులు పరిగణింపబడవు, ఇలా జవాబు వ్రాసినట్లయితే 'సున్న' మార్కులు ఇవ్వబడును.
ఉదా : ✓① ②̶ ⊙ ⊗④

(6) ఒకటికంటె ఎక్కువ వృత్తాలను గుర్తించిన జవాబులు కొట్టివేసి ఇచ్చిన జవాబులు పరిగణించబడవు.

(7) ఒకసారి గుర్తించిన జవాబులు తిరిగి మార్చుటకు వీలుపడదు.

(8) జవాబులు గుర్తించునప్పుడు నలుపు లేదా నీలి రంగు బాల్ పెన్నును మాత్రమే ఉపయోగించవలెను, పెన్సిల్‌తో గుర్తించినవి పరిగణలోనికి తీసుకోబడవు.

(9) ప్రశ్నపత్రంలో ప్రతి పేజీలో క్రింది భాగంలో మరియు చివరి పేజీలో చిత్తుపని చేసుకొనుటకు ఖాళీ స్థలం కలదు. అందులోనే చిత్తుపని చేయవలెను.

(10) పరీక్షకు నిర్ణీత సమయము ఉన్నందున ఏదేని ప్రశ్నకు జవాబు తెలియకున్న అది వదలి దానిముందున్న ప్రశ్నలను సాధించండి. చివరకు సమయం ఉన్నచో విడిచిన ప్రశ్నలను సాధించుటకు ప్రయత్నించండి.

(11) ఏదేని ప్రశ్నలో తప్పు కనిపించినట్లయితే దాని గురించి పర్యవేక్షకుడు లేదా ప్రరీక్ష కేంద్ర సంచాలకుని వద్దకు వెళ్ళి విచారించకూడదు.

(12) ప్రశ్నలోని లోపం/తప్పు/అభ్యంతరాల గురించి ఫిర్యాదులకు సంబంధించిన లిఖిత పూర్వక వినతి పత్రం పాఠశాల లేక తల్లిదండ్రులు బ్లాక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ లేదా ఎడ్యుకేషన్ ఆఫిసర్‌కు లిఖితపూర్వక దరఖాస్తు పంపకూడదు. ఈ లోపం/పొరపాటు/అభ్యంతర సమస్యలు సంబంధిత పాఠశాల లాగిన్ ద్వారా మాత్రమే ఆన్లైన్‌లో నమోదు చేసుకొవాలి.

(13) లోపం/తప్పు/అభ్యంతరాల గురించి లిఖిత పూర్వక వినతి పత్రం పంపవలసిన గడువు పరీక్ష పరిషద్ యొక్క సంకేత స్థలానికి (Website) తాత్కాలిక ఉత్తర (జవాబు) సూచిక విడుదల చేసిన **10** (పది) రోజుల వరకు ఉంటుంది.

(14) ముద్రణ దోషాలు లేక ఇతర కారణాల వలన ప్రశ్న తప్పుగా ఉన్నట్లు తెలిస్తే నిపుణుల సమితి అభిప్రాయం ప్రకారం తగిన చర్య తీసుకోబడును.

(15) తెలుగు మీడియంతో పాటు ఇంగ్లీష్ భాషలో కుడా ప్రశ్న పత్రం ఇవ్వబడినది. తెలుగు మీడియంలోని సందిగ్ధ ప్రశ్నల కొరకు ఇంగ్లీష్ ప్రశ్నలు చూడండి.

## విభాగం - I

### తెలుగు

**01.** రేపు మా తాతయ్య బజారుకు వెళ్తాడు. ఈ వాక్యం ఏ కాలమునకు చెందినది.

(1) భూతకాలము

(2) వర్తమానకాలము

(3) భవిష్యత్కాలము

(4) తద్ధర్మకాలము

**02.** కింది వాటిలో సకర్మక వాక్యం కానిది ఏది?

(1) గాంధిజీ బొమ్మను దీక్షగా చూస్తున్నారు

(2) మూడు బొమ్మలు హితోపదేశం చేస్తున్నాయి

(3) రాముడు పూలను కోయుచున్నాడు

(4) దేశాయ్ గాంధీ మాటలు విన్నారు

**03.** ఉపాధ్యాయుడు అందరినీ బహుమతులతో సత్కరించాడు ఈ వాక్యంలో గీతగీసిన ప్రత్యయము ఏ విభక్తికి చెందినది.

(1) తృతీయా విభక్తి

(2) షష్ఠీ విభక్తి

(3) చతుర్థీ విభక్తి

(4) ద్వితీయా విభక్తి

**04.** ఆయన ఒక రోజు చెట్టు క్రింద నిల్చుని వున్నాడు.
పై వాక్యంలో గీతగీసిన పదం ఏ భాషాభాగానికి చెందినది.

(1) నామవాచకము

(2) సర్వనామము

(3) విశేషణము

(4) అవ్యయము

**SPACE FOR ROUGH WORK**

**05.** కింది వాటిలో బహువచన పదం కానిది ఏది?

(1) పుష్పము (2) శిలలు

(3) సుమాలు (4) పాములు

**06.** కింది వాటిలో భిన్నపదంను గుర్తించండి.

(1) సోమయ్య (2) రామయ్య

(3) భూదేవి (4) సీతయ్య

**07.** గణపతిదేవుడు శివదేవయ్యను అజ్ఞాపించాడు. ఈ వాక్యంలో గత గీసిన పదం యొక్క వాక్యాంగమును గుర్తించండి.

(1) క్రియ (2) కర్మ

(3) విశేషణము (4) కర్త

**08.** కింది వాక్యాలలో సామాన్య వాక్యంను గుర్తించండి

(1) భద్రాచలం, రాజమండ్రి ప్రసిద్ధిగాంచిన పుణ్యనగరాలు.

(2) శారద సోలాపూర్‌కు వెళ్ళెను.

(3) సీత చదవడం మరియు రాయడం నేర్చుకుంది.

(4) దీప పూలను కోసెను కాని దండను కూర్చలేదు.

**09.** బొమ్మలో మూడు కోతులు కన్పిస్తున్నాయి కదా!

పై వాక్యంలో ఏ విరామచిహ్నము గలదు.

(1) ప్రశ్నార్థక చిహ్నం (2) అల్పవిరామము

(3) ఆశ్చర్యార్థక చిహ్నము (4) పూర్ణ విరామము

**10.** 'దేశాభిమానం' పదంలోని సంధిని గుర్తించండి.

(1) వృద్ధి సంధి (2) యడాగమ సంధి

(3) సవర్ణదీర్ఘ సంధి (4) గుణ సంధి

**SPACE FOR ROUGH WORK**

**11.** కింది వాటిలో ద్వంద్వ సమాసానికి ఉదాహరణ కానిది ఏది?

(1) అన్నదమ్ములు (2) ధనధాన్యాలు

(3) సుఖ దుఃఖాలు (4) నవరత్నాలు

**12.** కింది వాటిలో శ్రీ గురజాడ అప్పారావు రచించిన గేయం ఏది?

(1) ఈగ–సాలీడు (2) దేశమును ప్రేమించుమన్నా

(3) జన్మభూమి (4) స్వేచ్ఛా పుష్పాలు

**13.** డైనమైట్‌ను ఎవరు కనుగొన్నారు?

(1) ఆల్‌ఫ్రెడ్ నోబెల్ (2) న్యూటన్

(3) మార్కోని (4) లూయీ బ్రెయిల్

**ప్రశ్న సం. 14 నుండి 16 వరకు సూచనలు:-**

**కింది పరిచ్ఛేదాన్ని శ్రద్ధగా చదవండి. కింది ఇచ్చిన ప్రతి ప్రశ్నకు సమాధానములు నాలుగు పర్యాయములు ఇవ్వబడినవి. సరియైన సమాధానమును ఎన్నుకొని దాని వృత్తాన్ని నల్లగా గీయండి.**

డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జన్మదినమైన సెప్టెంబరు 5వ తేదీని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారు. రాధాకృష్ణన్‌గారు స్వతంత్ర భారతదేశానికి రెండుసార్లు ఉపరాష్ట్రపతి పదివిని నిర్వహించారు. వీరు గొప్ప తత్త్వవేత్త, నిరాడంబర జీవి. చెన్నైలోని తిరుత్తనిలో సెప్టెంబరు 5వ తేది 1888 సంవత్సరములో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు సీతమ్మ, వీరస్వామి.

స్వాతంత్ర్యోద్యమ సందర్భంలో వీరు చేసిన ప్రసంగాలు ప్రజలనందరిని ఎంతగానో ఉత్తేజపరచాయి. వీరు ఉపాధ్యాయులందరి ఉన్నతి కొరకు చాలా కృషి చేశారు. అందువలన ఈయన జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారు. 1954లో భారత ప్రభుత్వం మొట్టమొదటి సారిగా దేశంలోని అత్యుత్తమ పురస్కారం 'భారతరత్న'ను డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారికి బహుకరించింది.

**14.** డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారు స్వతంత్ర భారతదేశానికి ఎన్నిసార్లు ఉపరాష్ట్రపతి పదివిని నిర్వహించారు?

(1) 4 సార్లు (2) 2 సార్లు

(3) 5 సార్లు (4) 3 సార్లు

**SPACE FOR ROUGH WORK**

15. రాధాకృష్ణన్ గారి తల్లి పేరేమి?

(1) రామమ్మ (2) మంగమ్మ

(3) గతమ్మ (4) సీతమ్మ

16. భారత ప్రభుత్వం 'భారతరత్న' పురస్కారంను డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారికి ఏ సంవత్సరంలో బహుకరించింది?

(1) 1954లో (2) 1945లో

(3) 1936లో (4) 1940లో

**ప్రశ్న సం. 17 నుండి 19 వరకు సూచనలు**

**కింది గేయాన్ని జాగ్రత్తగా చదివి, కింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన సమాధానాన్ని గుర్తించి పర్యాయము క్రమ సంఖ్య యొక్క వృత్తాన్ని రంగరించండి.**

సీత కోక చిలుక, సీత కోక చిలుకా!
రంగు రంగుల రెక్కలు నీకా!
పచ్చని తోటలో తిరుగాడేవు,
పూలపైన మెల్లగా వాలేవు.
మకరంధం తాగుతూ మురిసేవు,
నన్ను చూసి నవ్వుతూ ఎగిరేవు.
అందమైన ఆకారం నీది,
నువ్వు ఆడే ఆటలే మధురం.
గాలిలో తేలి తేలి పోయేవు,
ఎప్పుడూ నవ్వుతూ ఉల్లాసంగా ఉండేవు.
నేను వస్తాను నీతో ఆటకు,
నన్ను కూడా తీసుకెళ్ళు తోటకు.

17. సీత కోక చిలుక పూలపైన వాలి ఏమి తాగుతోంది?

(1) పాలు (2) రక్తం

(3) నూనె (4) మకరందం

**SPACE FOR ROUGH WORK**

18. సీత కోక చిలుక తోటలో ఎక్కడ తిరుగాడుతోంది?
(1) కోటలో
(2) పచ్చని తోటలో
(3) ఎడారిలో
(4) ఎర్రని తోటలో

19. సీత కోక చిలుక ఎప్పుడూ ఎలా ఉంటుంది?
(1) ఏడుస్తూ, నిరుత్సాహంగా
(2) అరుస్తూ, కోపంగా
(3) నవ్వుతూ, ఉల్లాసంగా
(4) ఏడుస్తూ, ద్వేషంగా

20. 'వార్థి' పదానికి సరియైన అర్థం కింది వాటిలో ఏది?
(1) సముద్రం (2) నది
(3) ఆకాశం (4) ప్రజలు

21. కింద ఇచ్చిన వ్యతిరేక పదాల జతలలో సరికాని జతను గుర్తించండి.
(1) సురులు x అసురులు
(2) పాపము x పుణ్యము
(3) ఏక x అనేక
(4) ఆది x ప్రారంభం

22. 'హాలాహలాన్ని మింగినవాడు' అనే వ్యుత్పత్త్యర్థాన్ని ఇచ్చే పదం ఏది?
(1) గరళకంఠుడు
(2) విసపు మేకరి
(3) నీలకంఠుడు
(4) పన్నగ శయనుడు

**SPACE FOR ROUGH WORK**

**23.** 'చిన్న విషయాన్ని అధికం చేసి చెప్పటం' అనే అర్థాన్ని ఇచ్చే సామెత కింది వాటిలో ఏది?

(1) అగ్నికి వాయువు తోడైనట్లు

(2) గోరంతలు కొండంతలు చేయడం

(3) అభ్యాసము కూసు విద్య

(4) అందని ద్రాక్ష పండ్లు పుల్లన

**24.** కింది వాటిలో అన్యదేశ్యముకు చెందని పదం ఏది?

(1) టీ

(2) కాఫీ

(3) ఇల్లు

(4) రైలు

**25.** 'పశువు' పదానికి వికృతి పదమును గుర్తించండి.

(1) దయ్యము

(2) బంతి

(3) నిదుర


(4) పసరము

**SPACE FOR ROUGH WORK**

## SECTION - II

## MATHEMATICS

**26.** In the given figure of regular hexagon, what is the addition of all its interior angles?



(1) $360^\circ$ (2) $540^\circ$

(3) $640^\circ$ (4) $720^\circ$

**27.** A rope of length 720 metres is cut at 8 places at equal distance. What is the length of each piece in decimetre?

(1) 720 decimetre (2) 80 decimetre

(3) 800 decimetre (4) 900 decimetre

**28.** $8\frac{1}{8}$ Km = ______________metre

(1) 812500 (2) 81250

(3) 812.5 (4) 8125

**29.** If the area of a square is 729 sq.cm. then what is its perimeter?

(1) 104 cm (2) 108 cm

(3) 112 cm (4) 116 cm

**30.** The diameter of a circular garden is 700 metres. The garden is to be fenced with 5 rounds of wire. Find the total cost of fencing, if the rate of the wire is 60 ₹ per metre

(1) 660000 ₹ (2) 924000 ₹


(3) 880000 ₹ (4) 760000 ₹

**SPACE FOR ROUGH WORK**

## విభాగం - II

### గణితం

**26.** పక్కనున్న పటంలో సమషడ్భుజి బహుభుజాకృతుల అన్ని అంతరకోణాల యొక్క కొలతల మొత్తం ఎంత ?



(1) $360^\circ$ (2) $540^\circ$

(3) $640^\circ$ (4) $720^\circ$

**27.** 720 మీటర్ల పొడవు గల దారంను సమాన దూరంలో 8 చోట్లు కత్తిరించినచో, ఒక్కొక్క ముక్క పొడవు డెసిమీటర్లలో ఎంత ఉండను ?

(1) 720 డెసిమీటర్లు (2) 80 డెసిమీటర్లు

(3) 800 డెసిమీటర్లు (4) 900 డెసిమీటర్లు

**28.** $8\frac{1}{8}$ కి.మీ = ______________ మీటర్లు

(1) 812500 (2) 81250

(3) 812.5 (4) 8125

**29.** ఒక చతురస్రం యొక్క వైశాల్యం 729 చ.సెం.మీ గలదు. అయిన ఆ చతురస్రం యొక్క చుట్టుకొలత ఎంత ?

(1) 104 సెం.మీ (2) 108 సెం.మీ

(3) 112 సెం.మీ (4) 116 సెం.మీ

**30.** ఒక వృత్తాకార తోట వ్యాసం 700 మీటర్లు గలదు. ఆ తోటచుట్టు తీగతో 5 వరుసల కంచె వేయడానికి ప్రతి మీటరుకు 60 రూపాయల చొప్పున ఉన్నచో ఆ కంచె కొరకు మొత్తం ఖర్చవుతుంది ?

(1) 660000 రూ. (2) 924000 రూ.

(3) 880000 రూ. (4) 760000 రూ.

**SPACE FOR ROUGH WORK**

**31.** One square is formed with a 88 cm. long wire. One circle is formed with a 88 cm. long wire. What is the difference between the area of this square and this circle?

(1) 189 sq.cm. (2) 132 sq.cm.

(3) 188 sq.cm. (4) 197 sq.cm.

**32.** A rectangular garden with length 60 metre and breadth 40 metre has a road with breadth $3\frac{1}{2}$ metre on the outer side along the sides of the garden. What is the area of that road?

(1) 849 sq.m. (2) 729 sq.m.

(3) 649 sq.m. (4) 749 sq.m.

**33.** The surface area of a cube is 294 sq.cm. What is its volume?

(1) 343 c.c.

(2) 243 c.c.

(3) 512 c.c.

(4) 443 c.c.

**34.** The soil from the pit with length 250 metres, breadth 150 metres and depth 2 metres is spread evenly on the road with length 7.5 km. and 20 metres breadth. What will be the thickness of the soil spread on the road?

(1) 0.4 metre (2) 0.6 metre

(3) 0.5 metre (4) 1 metre

**35.** The scores 623, 616, 618, 620, 617, 619, 622, 621, $x$ are given. The average of all these scores is 620. What is the value of $x$ ?

(1) 615 (2) 614

(3) 626 (4) 624

**SPACE FOR ROUGH WORK**

**31.** 88 సెం.మీ పొడవు గల ఒక తీగ నుండి ఒక చతురస్రం తయారు చేసెను మరియు 88 సెం.మీ పొడవు గల ఇంకొక తీగనుండి ఒక వృత్తంను తయారు చేసెను. అయిన వృత్తం మరియు చతురస్రం యొక్క వైశాల్యాల మధ్య ఎంత భేదం ఉండును ?

(1) 189 చ.సెం.మీ
(2) 132 చ.సెం.మీ
(3) 188 చ.సెం.మీ
(4) 197 చ.సెం.మీ

**32.** 60 మీటర్ల పొడవు మరియు 40 మీటర్ల వెడల్పు గల దీర్ఘచతురస్రాకృతి తోట యొక్క బయటి వైపున ఆనుకొని $3\frac{1}{2}$ మీటర్ల వెడల్పు గల రోడ్డు వేసినచో, రోడ్డు యొక్క వైశాల్యం ఎన్ని చ.మీ ఉండును ?

(1) 849 చ.మీ
(2) 729 చ.మీ
(3) 649 చ.మీ
(4) 749 చ.మీ

**33.** ఒక ఘనం యొక్క మొత్తం తలవైశాల్యం 294 చ.సెం.మీ గలదు. అయిన ఆ ఘనం యొక్క ఘనపరిమాణం ఎంత ?

(1) 343 ఘ.సెం.మీ
(2) 243 ఘ.సెం.మీ
(3) 512 ఘ.సెం.మీ
(4) 443 ఘ.సెం.మీ

**34.** 250 మీటర్ల పొడవు; 150 మీటర్ల వెడల్పు మరియు 2 మీటర్ల లోతైన గుంతలోని మట్టి 7.5 కి.మీ పొడవు, 20 మీటర్ల వెడల్పు రోడ్డుపై పరిచినచో ఎన్ని మీటర్ల మందం గల మట్టి పొర తయారగును ?


(1) 0.4 మీ.
(2) 0.6 మీ.
(3) 0.5 మీ.
(4) 1 మీ.

**35.** 623, 616, 618, 620, 617, 619, 622, 621, $x$, వీటన్నింటి దత్తాంశాల సగటు 620 గలదు. అయిన $x$ విలువ ఎంత ?

(1) 615
(2) 614
(3) 626
(4) 624

**SPACE FOR ROUGH WORK**

**Instructions for the Question No. 36 and 37 :** This joint bar graph shows the information of fruit plants and flowering plants planted in the garden by students of 8th, 9th and 10th standard of a school. Observe the bar graph and answer the questions given below.





**36.** Total how many fruit plants are planted by 8th, 9th and 10th standard students?

(1) 255 (2) 245

(3) 225 (4) 215

**SPACE FOR ROUGH WORK**

**ప్రశ్న సం. 36 మరియు 37 కొరకు సూచనలు:–** రేఖాచిత్రం సహాయంతో క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి. ఒక పాఠశాలలోని 8 వ, 9 వ మరియు 10 వ తరగతిలోని మొత్తం విద్యార్థులు తోటలో నాటిన పూల చెట్లు మరియు పండ్ల చెట్ల సంయుక్త కమ్మీరేఖాచిత్రం చూపబడింది. సమాచారం ఆధారంగా ప్ర.సం. 36 మరియు 37 ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




**36.** 8 వ, 9వ, 10 వ తరగతిలోని అందరు విద్యార్థులు మొత్తం ఎన్ని పండ్ల చెట్లను నాటారు ?

(1) 255 (2) 245

(3) 225 (4) 215

**SPACE FOR ROUGH WORK**

**37.** What is the ratio of total flowering plants with the total fruit plants planted by all the students?

(1) 19:17 (2) 17:15

(3) 17:16 (4) 16:19

**38.** If 20% of $x$ = 10% of 8000 then what is the value of $x$?

(1) 4000 (2) 2000

(3) 3000 (4) 5000

**39.** The cost of sugar is increased by 25% and the sale of sugar is decreased by 10% The trade will show increase or decrease by how much percent?

(1) 15% increase

(2) 15% decrease

(3) 12.5% increase

(4) 12.5% decrease

**40.** Suresh took a loan of 10,000 at the rate of 12 p.c.p.a. and 12,000 at 9 p.c.p.a. respectively from a bank. If he repaid all the loan with interest after 3 years then find the total amount he paid?

(1) 6840 ₹

(2) 28840 ₹

(3) 27800 ₹

(4) 27880 ₹

**41.** What is the difference between the simple interest on ₹ 16,000 at the rate of $12\frac{1}{2}$ p.c.p.a. for $2\frac{1}{4}$ years and on ₹ 16,000 at the rate of 10 p.c.p.a. for $2\frac{1}{2}$ years?

(1) 500 ₹ (2) 400 ₹

(3) 550 ₹ (4) 450 ₹

**SPACE FOR ROUGH WORK**

**37.** అందరు విద్యార్థులు నాటిన మొత్తం పూల చెట్లకు మొత్తం పండ్ల చెట్లకుగల నిష్పత్తి ఎంత ?

(1) 19 : 17 (2) 17 : 15

(3) 17 : 16 (4) 16 : 19

**38.** $x$ యొక్క 20% = 8000 యొక్క 10% అయిన $x$ = ఎంత ?

(1) 4000 (2) 2000

(3) 3000 (4) 5000

**39.** చక్కెర యొక్క వెల 25 శాతం పెరిగినందున చక్కెర వినియోగం 10 శాతం తగ్గింది. అయిన ఆదాయంలో ఎంత శాతం పెరిగింది, లేదా తగ్గింది ?

(1) 15% పెరిగింది.

(2) 15% తగ్గింది.

(3) 12.5% పెరిగింది.

(4) 12.5% తగ్గింది.

**40.** సురేశ్ రెండు బ్యాంకుల నుండి వరుసగా సం|| నూ|| కి 12 వడ్డీ రేటు చొప్పున 10000 రూపాయలు మరియు సం|| నూ|| కి 9 వడ్డీ రేటు చొప్పున 12000 రూపాయలు ఋణం తీసుకొన్నాడు ఆయన ఆ మొత్తం ఋణం 3 సంవత్సరాల తరువాత వడ్డీతో సహా తిరిగి చెల్లించెను. అయిన అతడు రెండు బ్యాంకులలో మొత్తం ఎన్ని రూపాయలు చెల్లించెను ?

(1) 6840 రూపాయలు

(2) 28840 రూపాయలు

(3) 27800 రూపాయలు

(4) 27880 రూపాయలు

**41.** సం|| నూ|| కి $12\frac{1}{2}$ వడ్డీ రేటు చొప్పున 16000 రూపాయల అసలుపై $2\frac{1}{4}$ సంవత్సరాల సరళవడ్డీ మరియు సం|| నూ|| కి 10 వడ్డీ రేటు చొప్పున 16000 రూపాయల అసలుపై $2\frac{1}{2}$ సంవత్సరాలకు అయ్యే సరళ వడ్డీలలో భేదం ఎంత ?

(1) 500 రూపాయలు (2) 400 రూపాయలు

(3) 550 రూపాయలు (4) 450 రూపాయలు

**SPACE FOR ROUGH WORK**

**42.** If the item is sold for ₹ 60, the loss incurred is four times the profit gained by selling the same item at ₹ 80 then what is the cost price of that item?

(1) 62 ₹

(2) 58 ₹

(3) 56 ₹

(4) 64 ₹

**43.** When a shopkeeper sold the mobile at ₹ 39711 whose marked price was ₹ 42700 then how much % discount did he give?

(1) 9%

(2) 8%

(3) 7%

(4) 6%

**44.** Ramrao purchased a tractor at ₹ 650000 through a commission agent. If $1\frac{1}{2}\%$ of commission is paid to the agent then what is the total amount paid by Ramrao?

(1) 659750 ₹

(2) 658750 ₹

(3) 660750 ₹

(4) 661750 ₹

**45.** If $x = 37$ and $y = 27$ then $xy = ?$

(1) 949

(2) 999

(3) 989

(4) 1199

**SPACE FOR ROUGH WORK**

**42.** ఒక వస్తువు 60 రూపాయలకు అమ్మినచో ఎంత నష్టం వస్తుందో, దానికి నాలుగు రెట్లు లాభం ఆ వస్తువును 80 రూపాయలకు అమ్మినచో వస్తుంది. అయిన ఆ వస్తువు కొన్న వెల ఎంత ?

(1) 62 రూపాయలు

(2) 58 రూపాయలు

(3) 56 రూపాయలు

(4) 64 రూపాయలు

**43.** ఒక దుకాణదారుడు 42700 రూపాయల వెల గల మొబైల్‌ను 39711 రూపాయలకు అమ్మినచో, ఆ దుకాణదారుడు ఎంత శాతం రాయితీ ఇచ్చెను ?

(1) 9%

(2) 8%

(3) 7%

(4) 6%

**44.** రామ్‌రావ్ ఒక ట్రాక్టర్‌ను దళారీ ద్వారా 650000 రూపాయలకు కొనెను. దళారీకి $1\frac{1}{2}\%$ దళారీ ఇచ్చెను. అయిన అతనికి ఆ ట్రాక్టర్ ఎన్ని రూపాయలకు లభించును ?

(1) 659750 రూపాయలు

(2) 658750 రూపాయలు

(3) 660750 రూపాయలు

(4) 661750 రూపాయలు

**45.** ఒకవేళ $x = 37$ మరియు $y = 27$ అయిన $xy =$ ఎంత ?

(1) 949

(2) 999

(3) 989

(4) 1199

**SPACE FOR ROUGH WORK**

**46.** $(x + 7)\ (x - 7)$ are factors of which of the following algebraic expression?

(1) $x^2-16x-63$

(2) $x^2+2x-63$

(3) $x^2-14x-63$

(4) $x^2-49$

**47.** $x^2 - 4xy + 4y^2 = ?$

(1) $(x-2y)\ (x-2y)$

(2) $(x+y)\ (x-4y)$

(3) $(x+2y)\ (x-2y)$

(4) $(x-y)\ (x-4y)$

**48.** Find the expansion of $(6x - 5y)^2$ from the following.

(1) $36x^2-30xy+25y^2$

(2) $36x^2+30xy+25y^2$

(3) $36x^2-60xy+25y^2$

(4) $36x^2-120xy+25y^2$

**49.** $(3x+4y)^2 + (3x-4y)^2 = ?$

(1) $32xy$

(2) $9x^2 + 16y^2$

(3) $9x^2 - 16y^2$

(4) $18x^2 + 32y^2$

**SPACE FOR ROUGH WORK**

**46.** $(x + 7)\ (x - 7)$ ఈ కారణాంకాలు ఏ సమాసానికి చెందినవి ?

(1) $x^2 - 16x - 63$

(2) $x^2 + 2x - 63$

(3) $x^2 - 14x - 63$

(4) $x^2 - 49$

**47.** $x^2 - 4xy + 4y^2$ = ఎంత ?

(1) $(x-2y)\ (x-2y)$

(2) $(x+y)\ (x-4y)$

(3) $(x+2y)\ (x-2y)$

(4) $(x-y)\ (x-4y)$

**48.** $(6x - 5y)^2$ ఈ ద్విపది యొక్క విస్తారిత రూపం ఏది ?

(1) $36x^2 - 30xy + 25y^2$

(2) $36x^2 + 30xy + 25y^2$

(3) $36x^2 - 60xy + 25y^2$

(4) $36x^2 - 120xy + 25y^2$

**49.** $(3x+4y)^2 + (3x-4y)^2$ = ఎంత ?

(1) $32xy$

(2) $9x^2 + 16y^2$

(3) $9x^2 - 16y^2$

(4) $18x^2 + 32y^2$

**SPACE FOR ROUGH WORK**

**50.** $9a^2 - \frac{1}{16}b^2 = ?$

(1) $\left(3a - \frac{1}{4}b\right)\left(3a - \frac{1}{4}b\right)$

(2) $\left(3a + \frac{1}{4}b\right)\left(3a - \frac{1}{4}b\right)$

(3) $(3a + 4b)\,(3a - 4b)$

(4) $\left(9a + \frac{1}{4}b\right)\left(9a - \frac{1}{4}b\right)$

**51.** If $\frac{4x + 10}{5} = 6$ then $x$ = ?

(1) 2 (2) 10

(3) 4 (4) 5

**52.** If thrice a certain number is added to twice the same number then it comes to 85 then which is that number?

(1) 23 (2) 17

(3) 27 (4) 29

**53.** What is the addition of odd numbers from 1 to 100?

(1) 1600 (2) 1800

(3) 2401 (4) 2500

**54.** What is the difference between smallest natural number and greatest negative integer?

(1) 0 (2) 1

(3) 2 (4) 4

**SPACE FOR ROUGH WORK**

**50.** $9a^2 - \frac{1}{16}b^2$ = ఎంత ?

(1) $\left(3a - \frac{1}{4}b\right)\left(3a - \frac{1}{4}b\right)$

(2) $\left(3a + \frac{1}{4}b\right)\left(3a - \frac{1}{4}b\right)$

(3) $(3a + 4b)(3a - 4b)$

(4) $\left(9a + \frac{1}{4}b\right)\left(9a - \frac{1}{4}b\right)$

**51.** $\frac{4x + 10}{5} = 6$ అయిన $x$ = ఎంత ?

(1) 2 (2) 10
(3) 4 (4) 5

**52.** ఒక సంఖ్య యొక్క మూడు రెట్లుకు అదే సంఖ్య యొక్క రెండు రెట్లు కలిపినచో 85 వచ్చును. అయిన ఆ సంఖ్య ఏది ?

(1) 23 (2) 17
(3) 27 (4) 29

**53.** 1 నుండి 100 వరకు గల అన్ని బేసి సంఖ్యల మొత్తం ఎంత?

(1) 1600 (2) 1800
(3) 2401 (4) 2500

**54.** అతి చిన్న సహజ సంఖ్య మరియు అతిపెద్ద ఋణ పూర్ణ సంఖ్య వీటిలో భేదం ఎంత?

(1) 0 (2) 1
(3) 2 (4) 4


**SPACE FOR ROUGH WORK**

**55.** $\frac{73}{99} = ?$

(1) $0.\overline{73}$ (2) $0.\overline{731}$

(3) 0.7373 (4) 0.73473

**56.** Observe the number line and select which of the following option denotes co-ordinate of point P on the number line?




(1) $\frac{8}{3}$ (2) $\frac{7}{3}$

(3) $\frac{-10}{3}$ (4) $\frac{9}{3}$

**57.** The divisibility test of which of the following option is applicable for all the numbers 784, 98, 196, 392

(1) 2 and 7 (2) 2, 3 and 7

(3) 2, 3, 6 (4) 3, 4 and 7

**58.** Find the square root of

$\sqrt{1^3 + 2^3 + 3^3 + 4^3 + 5^3 + 6^3 + 7^3 + 8^3} =$

(1) 33 (2) 34

(3) 36 (4) 38

**59.** L.C.M. of two consecutive odd natural numbers is 2499. Which is the smaller number in those two numbers?

(1) 39 (2) 49

(3) 51 (4) 41


**SPACE FOR ROUGH WORK**

**55.** $\frac{73}{99}$ = ఎంత ?

(1) $0.\overline{73}$ (2) $0.\overline{731}$

(3) 0.7373 (4) 0.73473

**56.** సంఖ్యారేఖను పరిశీలించి, P ఏ సంఖ్యను సూచిస్తుందో దానిని పర్యాయం నుండి ఎంచుకోండి.




(1) $\frac{8}{3}$ (2) $\frac{7}{3}$

(3) $\frac{-10}{3}$ (4) $\frac{9}{3}$

**57.** 784, 98, 196, 392 ఈ అన్ని సంఖ్యలకు కింది పర్యాయాలలో ఏ సంఖ్యల భాజనీయతా సూత్రాలు సరిపోతాయి?

(1) 2 మరియు 7 (2) 2, 3 మరియు 7

(3) 2, 3, 6 (4) 3, 4 మరియు 7

**58.** వర్గమూలం కనుగొనండి.

$\sqrt{1^3+2^3+3^3+4^3+5^3+6^3+7^3+8^3}$ = ఎంత ?

(1) 33 (2) 34

(3) 36 (4) 38

**59.** రెండు వరుస బేసి సహజ సంఖ్యల క.సా.గు 2499 గలదు. అయిన ఆ రెండు సంఖ్యలలో చిన్న సంఖ్య ఏది?

(1) 39 (2) 49

(3) 51 (4) 41

**SPACE FOR ROUGH WORK**

**60.** Which is the greatest Rational number from the given numbers.

$\frac{16}{27}, \frac{5}{9}, \frac{2}{3}, \frac{125}{243}$

(1) $\frac{125}{243}$ (2) $\frac{16}{27}$

(3) $\frac{5}{9}$ (4) $\frac{2}{3}$

**61.** $\frac{(2^5)^3}{2^7 \times 4^2} = ?$

(1) 8 (2) 12

(3) 16 (4) 32

**62.** Sunil and Anil invested ₹ 91,000 and ₹ 65000 respectively and started a business. At the end of the year they made a profit of ₹ 48300. How much is Sunil's share in profit?

(1) ₹ 29750 (2) ₹ 28175

(3) ₹ 28375 (4) ₹ 20175

**63.** 56 workers complete a work in 60 days. To complete the same work in 42 days, how many more workers are required?

(1) 80 (2) 48

(3) 36 (4) 24

**64.** Prakash completes one work in 10 days. Prasad completes the same work in 15 days. How many days will be required to complete the same work if both of them work together?

(1) 6 (2) 5

(3) 8 (4) 9

**SPACE FOR ROUGH WORK**

**60.** $\frac{16}{27}$, $\frac{5}{9}$, $\frac{2}{3}$, $\frac{125}{243}$ వీటిలో అతి పెద్ద అకరణీయ సంఖ్య ఏది?

(1) $\frac{125}{243}$

(2) $\frac{16}{27}$

(3) $\frac{5}{9}$

(4) $\frac{2}{3}$

**61.** $\frac{(2^5)^3}{2^7 \times 4^2}$ = ఎంత ?

(1) 8

(2) 12

(3) 16

(4) 32

**62.** సునీల్ మరియు అనిల్ వీరు వరుసగా ₹ 91000 మరియు ₹ 65000 పెట్టుబడితో ఒక వ్యాపారం ప్రారంభించారు. సంవత్సరం చివరిలో వారికి ₹ 48300 లాభం వచ్చింది. అయిన ఆ లాభంలో సునీల్ వాటా ఎంత ?

(1) ₹ 29750

(2) ₹ 28175

(3) ₹ 28375

(4) ₹ 20175

**63.** 56 మంది కార్మికులు ఒక పనిని 60 రోజులలో పూర్తి చేస్తారు. అదే పనిని 42 రోజులలో పూర్తి చేయుట కొరకు ఎంత ఎక్కువ మంది కార్మికుల అవసరం ఉంటుంది?

(1) 80

(2) 48

(3) 36

(4) 24

**64.** ప్రకాశ్ ఒక పనిని 10 రోజులలో పూర్తి చేస్తాడు. ప్రసాద్ అదే పనిని 15 రోజులలో పూర్తి చేస్తాడు. అయిన ఇద్దరు కలిసి ఆ పనిని ఎన్ని రోజులలో పూర్తి చేస్తారు?

(1) 6

(2) 5

(3) 8

(4) 9

**SPACE FOR ROUGH WORK**

**65.** The sale of Vegetable seller for a week from Monday to Sunday is as follows:- ₹ 3025, ₹ 3075, ₹ 3250, ₹ 3300, ₹ 2400, ₹ 2250 and $x$.

If the average of the sale is ₹ 2800 then what is the value of ($x$), the sale on Sunday?

(1) 2000 ₹ (2) 2200 ₹


(3) 2300 ₹ (4) 2400 ₹

**66.** If m∠P = $55^\circ$ then what is the measure of the supplementary angle of complementary angle of ∠P ?

(1) $35^\circ$ (2) $145^\circ$

(3) $135^\circ$ (4) $125^\circ$

**67.** In the adjoining figure out of ∠a, ∠b, ∠c, ∠d which angle is different?




(1) ∠a (2) ∠b

(3) ∠c (4) ∠d

**68.** Which of the following is a False statement?

(1) The angle bisectors of a triangle are not concurrent.

(2) The perpendicular bisectors of a triangle are concurrent.

(3) The sum of the measures of three angles of a triangle is $180^\circ$.

(4) In a triangle the sum of the length of the two smaller sides is greater than the length of the greatest side.

**SPACE FOR ROUGH WORK**

**65.** ఒక కూరగాయలు అమ్మే వ్యాపారి సోమవారము నుండి ఆదివారము వరకు ఒక వారంలో కూరగాయలు అమ్మిన డబ్బులు కింది విధంగా ఇవ్వబడింది. 3025 రూ., 3075 రూ., 3250 రూ., 3300 రూ., 2400 రూ., 2250 రూ., మరియు $x$ రూ. ఒకవేళ అతని సరాసరి అమ్మకం 2800 రూపాయలు అయినచో, అదివారము అమ్మిన $(x)$ రూ. కూరగాయల యొక్క అమ్మకం ఎన్ని రూపాయలు ఉంటుంది?

(1) 2000 రూ. (2) 2200 రూ.


(3) 2300 రూ. (4) 2400 రూ.

**66.** ఒకవేళ $\angle P = 55^\circ$ అయితే $\angle P$ పూరకకోణం యొక్క సంపూరక కోణం కొలత ఎంత?

(1) $35^\circ$ (2) $145^\circ$

(3) $135^\circ$ (4) $125^\circ$

**67.** పక్కనున్న పటంలో $\angle a, \angle b, \angle c, \angle d$ వీటిలో ఏ కోణం వేరుగా ఉంది. దానిని పర్యాయాల నుండి ఎన్నుకోండి.




(1) $\angle a$ (2) $\angle b$

(3) $\angle c$ (4) $\angle d$

**68.** కింది వాటిలో సరికాని వివరణ ఏది?

(1) త్రిభుజ కోణ సమద్విఖండన రేఖలు మిళిత రేఖలు కావు.


(2) త్రిభుజం యొక్క భుజాల లంబసమద్విఖండ రేఖలు మిళితరేఖలు అవుతాయి.

(3) త్రిభుజంలో మూడు కోణాల కొలతల మొత్తం $180^\circ$ ఉంటుంది.

(4) త్రిభుజం గీసేటప్పుడు త్రిభుజం యొక్క పెద్ద భుజం పొడవు కంటే మిగిలిన రెండు భుజాల పొడవుల మొత్తం ఎక్కువ ఉంటుంది.

**SPACE FOR ROUGH WORK**

**69.** What is the perimeter of the $\triangle$ PQR ?




(1) 29 cm.

(2) 41 cm.

(3) 68 cm.

(4) 70 cm.

**70.** Select the option which is not the Pythagorean triplet?

(1) 42, 56, 70

(2) 15, 36, 40

(3) 10, 24, 26

(4) 11, 60, 61

**71.** The length of the rectangle is 30 cm. and breadth is 20 cm. What is the area of the square whose perimeter is same as the perimeter of the given rectangle?

(1) 625 sq.cm.


(2) 600 sq.cm.

(3) 576 sq.cm.

(4) 529 sq.cm.

**SPACE FOR ROUGH WORK**

**69.** పక్కనున్న పటంను పరిశీలించి $\triangle$ PQR యొక్క చుట్టుకొలతను కనుగొనండి.




(1) 29 సెం.మీ

(2) 41 సెం.మీ

(3) 68 సెం.మీ

(4) 70 సెం.మీ

**70.** కింది వాటిలో పైథాగోరియస్ త్రికుటం కాని పర్యాయం ఏది ?

(1) 42, 56, 70

(2) 15, 36, 40

(3) 10, 24, 26

(4) 11, 60, 61

**71.** 30 సెం.మీ పొడవు మరియు 20 సెం.మీ వెడల్పు గల ఒక దీర్ఘచతురస్రం యొక్క చుట్టుకొలత ఎంత ఉందో, అంతే చుట్టుకొలత గల చతురస్రం యొక్క వైశాల్యం ఎంత ?

(1) 625 చ.సెం.మీ


(2) 600 చ.సెం.మీ

(3) 576 చ.సెం.మీ

(4) 529 చ.సెం.మీ

**SPACE FOR ROUGH WORK**

**72.** In the given figure, If the area of square PQRS is 900 sq.cm. then what is the area of square ABCD formed by joining the midpoints of sides of □PQRS ?




(1) 400 sq.cm. (2) 900 sq.cm.

(3) 450 sq.cm. (4) 600 sq.cm.

**73.** If a cuboid has 6 surfaces, 8 vertices then it has how many edges?

(1) 12 (2) 14


(3) 10 (4) 13

**74.** Select the odd term.

(1) Cube (2) Square

(3) Cuboid (4) Prism

**75.** Observe the figure, two parallel lines are intersected by a transversal find $\angle a$= ?





(1) $45^\circ$ (2) $50^\circ$

(3) $65^\circ$ (4) $55^\circ$

**SPACE FOR ROUGH WORK**

**72.** పక్కనున్న పటంలో చతురస్రం PQRS యొక్క వైశాల్యం 900 చ.సెం.మీ గలదు. అయిన చతురస్రం PQRS యొక్క భుజాల మధ్య బిందువులతో ఏర్పడే చతురస్రం ABCD యొక్క వైశాల్యం ఎంత ?




(1) 400 చ.సెం.మీ (2) 900 చ.సెం.మీ

(3) 450 చ.సెం.మీ (4) 600 చ.సెం.మీ

**73.** ఒక చతుర్భుజ ఘనాకృతికి 6 తలాలు, 8 శీర్షబిందువులు గలవు. అయితే అంచుల సంఖ్య ఎన్ని ?

(1) 12 (2) 14


(3) 10 (4) 13

**74.** సమూహంకు చెందని పర్యాయంను గుర్తించండి.

(1) ఘనం (2) చతురస్రం

(3) దీర్ఘఘనం (4) త్రిభుజఘనాకృతి

**75.** పక్కనున్న పటంలో రెండు సమాంతర రేఖలకు ఒక రేఖ ఖండించింది. ఆయిన $\angle a$ = ఎంత ?




(1) $45^\circ$ (2) $50^\circ$

(3) $65^\circ$ (4) $55^\circ$

**SPACE FOR ROUGH WORK**

**SPACE FOR ROUGH WORK**